నిజం కావలసిన కలలు

దండమూడి మహీధర్

'నెలకు నూటఏభై రూపాయల జీతం... ఉదయం పదిన్నరనుంచి సాయంత్రం ఐగుదాకా ఆఫీసులో ఉండాలి...మలకపేటలో క్వార్టర్స్.. నూటికి పదిరూపాయల వంతున నూటఏభై రూపాయల జీతానికి పదిహేను రూపాయలు అద్దె! మూడు గదులుంటాయి. అన్నీ ప్రత్యేకం...'

బయట తలుపుతట్టిన చప్పుడయింది! కల కరిగిపోయింది. ఎంత తియ్యటికల చెరిగిపోయింది.. ఈ కల నాకు మేల్కొనిఉండగానే వచ్చినట్లుంది...ఎంగుకంటే నిద్రనుంచి మేల్కొని చాలా సేపయింది! చాపమీద ఊరికే పడుకున్నాను...మళ్ళా ముసుగు పెట్టుకొని పడుకోవా లనిపించింది...నిద్రపోతున్నట్లు నటించా లనిపించింది ..కాని లాభంలేదు! తలుపు ఎవరుతట్టిందీ నాకు తెలుసు! ప్రతి సోమవారంభంలోనూ... ఇలాంటి చప్పుడే అవుతుంది...వెంకటసుబ్బయ్యగారి గుమాస్తా తలుపు తట్టడమేమిటి, తను గుర్తించలేక పోవటమేమిటి? ..వెంకటసుబ్బయ్యగారుకూడా చాలా తెలివైనవాడు...అద్దెలు వసూలుచేసే గుమాస్తాను ఎన్నుకోవటంలో ఆయన చాలా దూరదృష్టిని ప్రదర్శించాడనే చెప్పాలి... పొశుగాటి మీసాలు, ఐదుగురు మనుషుల్ని అమాంతంగా ఒకచేత్తో ఎత్తి మేడపైనుంచి కింద పడేయగల వస్తాదు! నిప్పుకణాల్లాగా ఎప్పుడూ ఎర్రగామండే కళ్లు. చేతులో బాణాకర్ర .. చిన్నపిల్లలు చూస్తేమటుకు దడుచుకుంటారు ... ఇక నా విషయం? చెప్పకుండా ఉంటేనే మంచిది.. అతన్ని ఊహించుకుంటేనే నావళ్ళు జలదరిస్తుంది!

మళ్ళీ తలుపుతట్టిన చప్పుడు!

కొంచం స్తిమితపడ్డాను.

నా గదితలుపుకాదు తట్టింది...నాపక్క గది తలుపు...

కొంచెం ధైర్యం వచ్చింది.

కాని ధైర్యంగా నిలబడాల్సిన సమయం కాదిది! తన ధైర్యం ఆ గుమాస్తాముందు ఏపాటిది? నాకు కలిగిన ధైర్యాన్ని తీసి మూలగా విడిచిన బట్టల బుట్టలోదాచి— చాపమీదినుంచి లేచి వళ్ళు విరుచుకున్నాను!

ఆలోచిస్తూ నిల్చున్నా!

కాని ఇది ఆలోచించాల్సిన సమయం కాదు ... తరణోపాయం చూసుకోవలసిన తరుణం!...పలాయన మంత్రం పఠించక పోతే వస్తాదు గుమాస్తా పలికే దుర్భాషలకు తాళజాల గలగటం దుస్సాధ్యాతి దుర్భరం!

పక్కగదిలో పని పూర్తిచేసుకున్న వెంటనే అతగాడతి దూకుడుగా.. తన గదిని ప్రవేశించవచ్చు!

సబ్బుతో మొహం కడుక్కున్నాను! వంకెకు తగిలించిన బట్టలు తీస్తున్నాను.. పక్కగదివైపు కొంచెం చెవిఒగ్గి విన్నాను— తలుపు తెరిచిన శబ్దం.....

'ఓహో! మీరా? గుమాస్తాగారూ!' అంటున్నాడు, ఆగదిలో వుంటున్న నారాయణరావు!

'హావును.....నేనే....నారాయణరావు సాబ్!'—గుమాస్తా బొంగురుగొంతు!

'రండి, లోనికిరండి..... చాపమీద కూర్చోండి!'

'అబ్బే! నాకు ఆటే టైంలేదు...... ఇవ్వాళ్ళ వసూళ్ళు చాలాఉన్నాయి!'

'ఆఁ ఏమిటండీ! కూర్చోండి.. చాయ్ తాగి వెళ్దురుగాని!

నాకు నారాయణరావుమీద ఎక్కడలేని ప్రేమ పుట్టుకొచ్చింది. 'మిత్రమా! నారాయణరావు! ఎలాగైనాసరే...ఇంకో పది నిమిషాలు గుమాస్తాను నీగదిలోనుంచి బయటికి రానీయకు!.. ఇదుగో బట్టలేసుకుంటున్నాను...'అని నారాయణరావుకు మౌన సందేశం పంపించాను!

నారాయణరావేదో చెబుతున్నాడు... గుమాస్తా ఏదో అంటున్నాడు!

నారాయణరావు బొంకి వుంటాడు— ఏభై రూపాయలు నిన్ననే భార్యకు పంపించాననీ, పిల్లలకు జబ్బుగాఉందని వుత్తరమొచ్చిందనీ!

గుమాస్తా—పెళ్ళాం, పిల్లలు కలిగిన కుటుంబమంటే కరుణిస్తాడని... ఇటీవలే తెలిసినందున ఈకిటుకు వేసివుండాలి నారాయణరావు!

ప్రస్తుతానికి ఈ పాతిక తీసుకోమని ప్రాధేయపడుతున్నట్టుంది...

వాళ్ళసంభాషణ ఆలకిస్తూఉంటే నాకు ముప్పురావచ్చునని, మూలనున్న చెప్పులు చేతిలోకి తీసుకున్నాను..... పొరపాటున చెప్పుల చప్పుడువిని గుమాస్తా పసిగట్టవచ్చు!

నెమ్మదిగా తలుపువేసి.. పిల్లిలాగా నడుచుకుంటూవెళ్ళి మెట్లుదిగాను.

అప్పటికిగాని గుండెదడ ఆగలేదు.

నెమ్మదిగా ఫర్లాంగు దూరంలోవున్న భోజనహోటలుకు బయలుదేరాను!

నారాయణరావుకూడా తెలివైనఘటం! తెలివిదేముందిలే! అంతా పరిస్థితుల ప్రభావం! నేనుమాత్రం తెలివితక్కువవాడినా? ఐగునెలల అద్దెకోసం గుమాస్తా వస్తున్నాడని తెలిసి.. పిల్లిలాగా బయటికి జారుకున్నాడు...

ఏదో పాపం.. నారాయణరావుకు క్రిందటినెల వుద్యోగం దొరికింది గాబట్టి సరిపోయింది.. లేకపోతే...నాలాగే చేసి వుండును...అతను ఆరునెలల అద్దెకట్టాలి! పరిస్థితుల ప్రభావం కాకపోతే...అతగాడి బాధనుంచి తప్పుకోవటానికిగాను—తనకు పెళ్ళయిందనీ, పిల్లలున్నారనీ చెప్పుకోవటం దేనికి? నారాయణరావుకు పెళ్ళికాలేదు. అంతావర్రిది! ఆ ఏభై రూపాయలూ హోటల్ యజమానికి చెల్లించటం నిన్న నా కళ్ళారా చూశాను!

హోటల్ దగ్గరించింది.

యజమాని వెంకట్రామయ్య నన్ను చూసి సన్నగా నవ్వాడు. నేను ఒక చిరునవ్వు విసిరేశాను.

ఈ వెంకట్రామయ్య గారుకూడా చాలా విచిత్రమైన మనిషి. ఈయన గత ఐదుమాసాల్నుంచి నన్ను పోషిస్తున్నాడు. రెండు పూటలా భోజనం.. ఉదయం మధ్యాహ్నం కాఫీ...ఆయన మనుషుల్ని ఊరికే నమ్మతాడు. ఎవరెలాంటి వాళ్లో పరీక్షించగల శక్తి తనకుందంటాడు. వ్యాపారి ఎప్పుడూ అధికలాభాలకోసం ప్రయత్నించ కూడదట...మధ్యమార్గాన నడిస్తేనే బోలెడంత మిగులుతుందని తన వ్యాపార రహస్యం బయట పెట్టేస్తాడు.

విచిత్రమైన మనిషి కాకపోతే ఏమిటి? ఏంజూసి నాకు అప్పు పెడుతున్నాడో-

★ నిజం కావలసిన కలలు ★

అయనకే తెలియాలి! వెళ్ళి ఆయనకు దగ్గర్లో వున్న టేబుల్ దగ్గర కూర్చున్నా!

"ఏమండీ! బావున్నారా?" రోజూ వేసే అర్థంలేని ప్రశ్నే ఇవాళ్ళకూడా వేశాను!

"ఏదో మీదయ!" అన్నాడాయన రోజు టికి మల్లేనే!

రోజుటికి మల్లేనే ఆయన—ఆ రోజు పత్రిక నాచేతి కందించాడు. ఆయన ఉద్దేశ్యం నాకు తెలుసు; 'నీకు తగిన వుద్యోగాలేమైనా వున్నాయేమో చూసుకో!' అని ఆయన భావన!

నేను అలాగే చేయవచ్చునా? చేయలేదు ఏదో వార్తలంటే మహా అభిరుచి వున్న వాడికి మల్లే—మొదటి పేజీమీదికి దృష్టిని పోనిచ్చాను. నిజం చెప్పొద్దూ—పతాకశీర్షికలు కూడా అర్థం కాలేదు. యథాప్రకారముగా 'వాంటెడ్ కాలమ్స్' చూడ్డం అరంభించాను.

"ఈ రోజుల్లో ఉద్యోగాలు దొరకాలంటే మినిష్టరు ఛాయాలో బంధుత్వం కలిగివుండా లంటాను—సీతారామయ్య గారూ! మీరేమంటారు?" అని పేపరుమీద దృష్టి అలాగేవుంచి అన్నాను. ఆయన 'ఔ'నన టానికి బగులు 'ఇగుగో చూశారూ?' అని ప్రారంభించాడు.

నేనుమాత్రం ఏ మూలనైనా నాకు సరిపడ్డ వుద్యోగం దొరుకుతుం దేమోనని... మహా శ్రమ పడుతున్నా! ఊహూం...... ఐదొందలు, వెయ్యి, పదిహేనొందల జీతాల వాళ్ళకు వుద్యోగా లున్నాయట...ఇంజనీరింగు డిప్లొమా హోల్డర్లకు కూడా మంచి అవకాశా లున్నాయి...కాని వట్టి బి. యే. గాళ్లకు ఏమీలేవు! అయినా ఇంకా పత్రిక చూస్తూనే వున్నాను.

"ఓపిక పట్టాలి...ఆ రోజు రావాలి!" అన్నారు వెంకట్రామయ్యగారు. అలాగని ఆయన ఊరుకోలేదు ..తను అనుభవించిన కష్టాలను గురించి వర్ణిస్తున్నాడు...ఆకష్టాలు ఒకరోజున తీరిపోయాయట. అవి పంచశీల సిద్ధాంతానికి నాందీ ప్రస్తావన జరిగిన రోజులట! అందుకే తన హోటలుపేరు 'శాంతి విలాస్'అని పెట్టాడట! అంతదాకాపడరాని పాట్లు పడ్డాడట...అద్దెచెల్లించటానికి సైతం డబ్బుండేది కాదట....ఒక పర్యాయం ఇంటియజమాని సామానుతీసి బయట పడేశాడట...ప్రసంగం వచ్చేటప్పటికి నాకు పత్రికల్లో అక్షరాలు కన్పించటం మానేశాయి.. వెంకట్రామయ్యగారు ఆ తరువాత ఏం చెప్పాడో నా చెవులు ఆలకించలేదు.. నా కళ్లెదుట . ఉదయం చూసిన స్వప్నం మొదలుతోంది! స్వప్నంలో లభించిన ఉద్యోగం తాలూకు సంగతులు కదులుతున్నాయి!

ఎంత మధురమైన స్వప్నం! అది నిజంగా మారితే ఎంత బావుంటుంది?

ఊసురో మనుకుంటూ ఉండేదానికంటే కనీసం ఇలాంటి స్వప్నాల్లో జీవించటం కూడా అవసరమేమో ననిపించింది, నాకా నిమిషంలో!

సీతారామయ్యగారు తన స్వంతగొడవ చెప్పటం ఎప్పుడు ఆపివేశాడో నేను గమనించలేదు! ఆయన గొడవ నాకు కొత్తదయితేగా? ఆయనకు 'మూడ్' రావటం ఆలస్యం, గతంలోకి వెళ్లిపోతాడు! అలా వెళ్లిపోయి—మానవుడికి సంఘర్షణ తప్పదని తేలుస్తాడు! ఏతావాతా ఆయన చెప్పదలగిం దేమిటంటే: 'ఫరవాలేదు లేవాయనా! నీకు ఉద్యోగం వచ్చినప్పుడే నాకు డబ్బివ్వు! అంతదాకా ఇక్కడే తింటూఉండు!'

నారాయణరావుకు ఉద్యోగం రావటంతోటే—కొంత బాకీ చెల్లగొట్టేశాడు; అలాగే నేనూ చెల్లగొట్టేస్తానని ఆయన నమ్మకం!

'వస్తానండీ!' అనిచెప్పేసి గదికి బయలు దేరాను! ఉదయం పదిన్నర దాటింది. మెట్లెక్కుతూంటే మళ్లా దడ పుట్టుకొచ్చింది,.

పైకెళ్లి ఆఖరు మెట్టుదగ్గర నిలబడిపోయాను. ఎందుకో నాకింకా భయం భయంగానే ఉంది ఇంకా ఆ మీసాల పోతు అక్కడేఉంటే ఏం చెయ్యాలి?.. కాని ఇది కేవలం నా భ్రమ మాత్రమేనని పూర్తిగా పైకెళ్లాక తెలిసింది పైన ఎక్కడా ఒక్క పురుగులేదు. అంతటా నిశ్శబ్దం అంతటా శూన్యత ఇంతకుపూర్వం పత్రికలో వాంటెడ్ కాలమ్స్‌లో చూశాక నాలో ఏర్పడిన శూన్యతలాంటిది! అలాంటి వాతావరణం చూసేప్పటికి నా వళ్లంతా చెమటలుపోసింది. .ఒంటరిగా కూర్చొని సాయంత్రంపూట 'రేపు'ను గురించి ఆలోచించినప్పుడల్లా నాకు చెమటలు పోయటం అలవాటే! కాని సమయంకాని సమయంలో—ఇప్పుడు చెమటలు కారటం ఎందుకో.నాకర్థం కాలేగు! ఇంత పిరికితనం నాలో పని చేస్తున్నందుకు నామీద నాకే కోపం వచ్చింది! క్రిందటినెలారంభంలో ఏవిధంగాధైర్యంగా నిలబడి సమాధానం చెప్పానో ఈనెలకూడా అదేవిధంగా చెప్పాల్సింది—ఉద్యోగం రావటం ఆలస్యం—మొదటినెల జీతమంతా నీ అద్దెకిందే జమకడతానని! కాదంటే మేజ మీదనుంచి కిందపడేస్తాడా ఏం? ఎలా పడేస్తాడో చూస్తాను!...

నాలో కొంచెంధైర్యం చోటు చేసుకుంది...పెంకితనం ఎగిరిపోయింది.

ఆధైర్యంలో వెళ్లి నారాయణరావు తలుపు తట్టాను! లోపల్నుంచి సమాధానం లేదు. యీసారి గట్టిగా తలుపు తట్టాలని చూసేప్పటికి బయట వేసివున్న తాళం మీదికి దృష్టిపోయింది! నా తెలివితక్కువతనాన్ని చూసి నాకే జాలేసింది. కాని ఇంతకుక్రితం కలిగిన నా ధైర్యానికి నేనే మెచ్చుకోక తప్పలేదు! అసలు ఇంత ధైర్యంగా గుమాస్తాను గురించి ఆలోచిస్తానని నేనెప్పుడూ అనుకోలేదు!

ఏదో విజయం సాధించినవాడికి మల్లే నవ్వాను!

నారాయణరావుకు కిందటినెల ఉద్యోగం వచ్చిన విషయం మాటిమాటికీ మరచిపోతున్నందుకు మళ్ళీ నామీద నేను విసుక్కున్నాను! ఓహో! మిష్టర్ నారాయణరావు ఇప్పుడు ఎంఖాకింద కూర్చొని కిటికీలకు కట్టిన వట్టివేళ్ళ తడికలసువాసన ఆఘ్రాణిస్తూ ఫైళ్ళు తిరగేస్తూవుంటాడు. నోట్ 'పుటప్' చేస్తూవుంటాడు .ఇంకో గంట తాళాక "ఏయ్ భాయ్! ఏక్ చాయ్!" అంటాడు గాబోలు! నారాయణ రావూ! ...అదృష్టమంటే నీదయ్యా! కానియ్, కానియ్!...యీ భవదీయుడి రోజులు మాత్రం మారవాఏమిటి? విడికలలు మాత్రం నిజం కావంటావా?

"అవుతాయ్!" అని నారాయణరావూ! 'అవుతాయ్' అను! 'రేపు' మీద నమ్మకం నాకు నువ్వు కలిగించకపోతే ఈ ఊళ్ళో మరెవరున్నారు చెప్పు! లక్ష్మి ఉందనుకో! కాని ఆమె ఇక్కడలేదుగా! రెండొందల పైచిలుకు మైళ్ళదూరంలో ఒక మారుమూల గ్రామంలో వాళ్ళ మేనమామగారింటి మారుమూలగదిలో ఒంటరిగా ఎవరికోసమో నిరీక్షిస్తూ కాలం గడుపుతోంది నీకు చెప్పానుగా లక్ష్మిని గురించిన సంగతులు!

నిజంగా నువ్వూ, ఆమే లేకపోతే యీ జీవితం ఎప్పుడో "భయం భయం"గా మారి దుర్భరమైపోయేది! అంతసేపు నారాయణరావు గదిముందు నిల్చొని అంత దీర్ఘంగా ఆలోచించటం నాకేమీ ఎబ్బె

★డిస్పెన్సాల్
కుసుమ, బహిష్టు నొప్పులకు
అద్భుతముగాపనిచేయును
వివరములకు — AGENTS
R.K.BROTHERS
4/27. RAJAHMUNDRY.

ట్టుగా తోచలేదుగాని...పొరపాటున ఎవరైనా చూస్తేమటుకు నాకు నిజంగా మతి భ్రమించిందని అనుకోవటానికి ఆస్కారం లేకపోలేదు.!. కాని అలా అనుకునేందుకు పైన ఎవరూ లేరు.! అంతా ఎవరి పనుల మీద వాళ్లు వెళ్లిపోయారు. ఇక మిగిలిందెవరయా అంటే పనిలేని ఈ రెండోగదిలో ఉంటున్న - మధుసూదనరావు దీ (గ్రేట్- బి. ఎ. (ఎకనమిక్స్.)

తలుపు తెరిచాను. తెరిచీ తెరవటంతోటే నేలమీద నీలంరంగు కవరు కన్పించింది.! పోస్టుమేన్ తలుపుకిందగాలోనికి నెట్టిన ఆ నీలం కవరు ఎవరురాశారో నాకు తెలుసు! అయినా, ఎవరో కొత్త వాళ్ళు రాసిన ఉత్తరంగా భావించి...ఎడ్రెసు రాసిన దస్తూరీని పరికిస్తున్నాను. పరికించి కవరు చించాను.! అందమైన నీలిరంగు కవరులో అందమైన నీలిరంగు కాగితాలు! ఆ కాగితాలమీద లక్ష్మి రాసిన ముత్యాల్లాంటి అక్షరాలు! ఆ అక్షరాలమాటున లక్ష్మి పొదిగి పొదిగి కూర్చింది, నామీద తనకున్న ప్రేమను! ఆఖరున తన కిందటిసారి ఉత్తరానికి సమాధానం రాయనందుకు కొంచెంగా కోప్పడింది!.

వెంటనే లక్ష్మి ఉత్తరానికి సమాధానం రాయటానికి కూర్చున్నాను! అప్లికేషన్ల కోసం కొన్న తెల్లకాగితాల పొత్తిలో నుంచి ఒక కాగితం బయటికి లాగేను!

"లక్ష్మీ! నీ ఉత్తరాలు నాలో ఒకకొత్త ఆశను రేకెత్తిస్తూ ఉంటాయి. ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తూ ఉంటాయి! వారానికొక ఉత్తరం చొప్పున నీ దగ్గర్నుంచి రాకపోతే నాకు పిచ్చెక్కినట్లవుతుంది! నాలో మిగిలివున్న ఆశ కాస్తా అంతరిస్తుందేమోనని భయమేస్తూ ఉంటుంది.!...మనిషిలోని ఆశ అంతరించాక...ఇక-ఆ...నీ ఉత్తరం చదివాను... అవును నాకు తెలుసు-మన పెళ్ళయితీరుతుంది. ఆలస్యం చేస్తున్నది నేనే! అవును.. కొంచెం ఓపిక వహించు లక్ష్మీ... కొంచెం! మరికొన్నాళ్లు..."

ఇలాగే రాశాను. చాలా సంగతులు రాశాను. లక్ష్మి రాసినన్ని పేజీలు రాయలేదుగాని, మొత్తానికి చాలా రాశాను. ఏం రాశానో మళ్లీ చదువుకున్నాను. "ఏమో లక్ష్మీ! గమ్యం చేరుకోవాలని... స్తిమితం చేకూర్చుకోవాలని...పోరాటం సాగిస్తున్నాను...కాని అడుగడుగునా అసంఖ్యాకమైన అడ్డంకులు ఎదురవుతున్నాయి... అసలు దారీ తెన్నూ అనేది ఎప్పటికయినా కన్పిస్తుందా? అని అనుమానం వేస్తూంటుంది. ఆ అనుమానం నీ వుత్తరాలు తగ్గించి వేస్తుంటాయి..." అని ఉత్తరం ముగించాను.

కిందటిసారి ఉత్తరానికి సమాధానం ఎందుకు రాయలేదో-దాన్ని గురించి రాయకుండా ఉండటమే మంచిదనుకున్నా! లేకపోతే-'ఉత్తరం రాయటానికి నా దగ్గర డబ్బులు లేకపోయాయి' అని రాస్తే ఆమె బాధపడుతుంది! ఆమె బాధపడటం నాకిష్టం లేక ఆ విషయం ప్రస్తావించటం మానేశాను.

ఆ తరువాత ఆ ఉత్తరాన్ని మడిచి పక్కన పెట్టాను. సాయంత్రం నారాయణరావు ఆఫీసునుంచి రావటంలో ఒక కవరు కొనటానికి పదిహేను నయాపైసలు అప్పు తీసుకోవాలి! ఈమాత్రం అప్పు అతడి దగ్గర పుట్టకపోదు. నిన్నేగా జీతం తీసుకున్నది! అప్పుడే చాప పక్కనే ఉన్న ఆంధ్ర పత్రిక మీదికి నా దృష్టిపోయింది. నారాయణరావు తన మొదటి జీతం డబ్బుల్లోనుంచి మొదటిసారిగా కొన్న పత్రికిది!...

ఖర్చు వివరాలు రాసి ముఖచిత్రాన్ని చెడగొట్టాడు! పేజీలు తిరగేశాను. రాత్రి చదివినవన్నీ ఒక్కసారి మళ్ళీ నెమరుకు వచ్చాయి. ఆ అమ్మాయి ఎవరోగాని కుటుంబ నియంత్రణాన్ని గురించి బాగా రాసింది! ఆ వ్యాసం చదువుతున్నప్పుడు నాకు మాటిమాటికీ బెర్ట్రాండ్ రసెల్ రాసిన కొన్ని విషయాలు గుర్తుకొచ్చాయి! ఒకచోట ఆయన ప్రపంచంలో ప్రస్తుతం రోజుకు ఏభై ఎనిమిది వేలమంది జన్మిస్తున్నారన్నాడు! దీన్ని అరికట్టాలన్నాడు! ఇండియాలాంటి దేశంలో జీవన పరిమాణం పెరగాలంటే బర్త్ కంట్రోల్ అవసరమన్నాడు! దీనివల్ల ఎన్నో సమస్యలు పరిష్కారమవుతాయన్నాడు!

పత్రికలోని ఆ వ్యాసాన్ని చించి లక్ష్మికి పంపెంచాలనిపించింది. కాని మరో నిమిషంలో నా పిచ్చికి నేనే నవ్వుకున్నాను! "పెళ్ళి అనుకున్నారో లేదో, ఏమిటి అబ్బాయికి పిచ్చి!" అని ఎవరైనా అనుకుంటే పెళ్లి కావలసిన కుర్రాడి విషయంలో ఏం మర్యాదగా ఉంటుంది? అందుకని ఆ భావనకు ఫుల్‌స్టాప్ పెట్టి— ఆ పత్రికను భద్రంగా పరుపుచుట్టకింద దాచిపెట్టాను, ఎందుకైనా మంచిదని!

బయటికొచ్చి నిలబడ్డాను!

రోడ్డుమీద అడపాదడపా మనుషులు నడుస్తున్నారు:

చేతికి గడియారమున్న పెద్దమనిషి ఒకాయన కన్పించేప్పటికి నేను పైనుంచే పిట్టగోడమీదుగా కిందికివంగి—'వాటీజ్ ది టైంప్లీజ్' అని ఒక చిన్నసైజు కేకేసి అడిగాను!

ఏక్ బజాహై అన్నడాయన! అంటే, ఒంటిగంటయిందన్నమాట! అని నాలో నేను కూడా బలుక్కున్నాను.

థేంక్స్ అనేలోపలే ఆయన అయిదారడుగులు ముందుకు వెళ్ళిపోయాడు! నేను గబగబా లోనికెళ్ళాను!

అసలు విషయం మరచేపోయ్యాను! మూడుగంటలకు—ఒక ఇంటర్వ్యూ లాంటిదానికి హాజరు కావాలి. ఖైరతాబాదులో! దీనివల్ల నాకు ఒరిగేదేమీ లేదని నాకు తెలుసు. .ఇలాంటివి ఎన్నికాలేదు గనుక!

అయినా వెళ్ళాలి! కొంచెం డాబుసరిగా వెళ్ళాలి!

ముందుగడ్డం చేసుకోవాలి?

గబగబా అద్దంముందు కూర్చొని రేజరు సరిజేసుకున్నాను! ఆ తరువాత గడ్డం గీచుకోవటానికి ఉపక్రమించాను...అబ్బా! ఏమని చెప్పను? పరిస్థితులు నామీద తిరుగుబాటు చేసినవిధంగానే ఆ బ్లేడు కూడా నా గడ్డాన్ని నానా హింసల కు పాలుజేసింది! 'ఈ శరీరం నాది కాదు. ఎవడో పరాయివాడిది! అనే భావంతో డాక్టరు ఏ విధంగా ఆపరేషను చేస్తాడో, అదేవిధంగా నేను రేజరుతో సాముచేశాను! అలాచేశాక .. చిన్నపిల్లల గడ్డం పుచ్చుకుని బతిమలాడతారే అట్లా నేనుకూడా నా చేతిలో గడ్డాన్ని పట్టుకుని బుజ్జగించాను— ఇవ్వాళ నారాయణరావు నడిగి పదిహేను నయాపైసాలతో పాటు మరో పన్నెండు నయాపైసలు తీసుకొని కొత్త బ్లేడు కొంటాను!'

'నమ్మకం లేదనుకుంటూనే మన!

(64-వ పేజీ చూడండి)

నేడే ఒక పుస్తకం కొనండి

మంచి పుస్తకం! కొంచెం వెల!
సోమదేవుని సుందర రచనకు తేనె తెనుగు
దక్షిణ భాషా పుస్తకసంస్థ సహకారంతో
ప్రకటితము

* చమత్కారం
* హాస్యం
* వింతలు
* వినోదాలు
* సాహసాలు
* విరజిమ్మే
* చిత్రచిత్రకథలు

కమ్మగా, హాయిగా చదవండి.

మీ మామూలు బుక్ షాపులో
కొనండి
లేదా మాకు వ్రాయండి.

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
రాష్ట్రపతిరోడ్డు : : సికిందరాబాదు.

అమెరికన్ చిత్రాలు

(62-వ పేజీ తరువాయి)

అద్భుతంగా నటించి ఆచిత్రం గొప్పతనానికి ఎంతో దోహదంచేశారు.

మి అండ్ ది కర్నల్

కవ్వించి నవ్వించేసంఘటనలుస్వల్పంగా వున్నప్పటికీ, యీ ఏడాది నిర్మింపబడిన హాస్యరస ప్రధాన చిత్రాలలో "మి అండ్ ది కలనల్" దే అగ్రతా అగ్రతాంబూలం. దీనిలో డేనికేం కొత్తరకంపాత్ర నిర్వహించాడు. నగరవాసియైన యూగుగా ఆయన నటన అద్భుతంగా వున్నది ఈ అపూర్వ "నాగరిక" చిత్రంలో వ్యంగ్యం, ఛలోక్తి, నటనలో సహజత్వం సమృద్ధిగా వున్నాయి.

టీచర్స్ పెట్

హాస్యప్రధాన చిత్రాలలో "టీచర్స్ పెట్" మేటిగా ఎన్నికయింది. మొరటు ప్రకృతిగల వార్తాపత్రిక సంపాదకుడొకడు (క్లార్క్ గేబుల్), సంఘం కట్టుబాట్లకు బద్ధురాలైన జర్నలిజమ్ టీడిర్ (డోలిస్)- ఈ రెండు ముఖ్యపాత్రలతో సామాజిక వ్యవస్థను వ్యాఖ్యానిస్తూ సున్నితమైన హాస్యంలో రూపొందిన ఈ చిత్రంగా "ఇట్ హాపెన్డ్ ఒన్ నైట్" చిత్రాన్ని జ్ఞప్తితెస్తున్నది.

షి షి

హాలీవుడ్‌లో ప్రతి ఏడాది సంగీత ప్రధాన చలన చిత్రాలుకూడా తయారవుతూంటవి. 1958 లో నిర్మింపబడిన వాటిలో "షిషి"ని చాలకాలంవరకూ మరచిపోలేం. పారిస్‌లో, చలాకీగా, ఎవరినీ లెక్క చేయకుండా తిరిగి ఒక అమాయకపు పిల్లలోకవృత్తం తెలుసుకొని తెలివైన పెళ్ళికూతురుగా తయారయిన వైనం దీనిలో బాగా చూపించారు. ఈ ఇతివృత్తాన్ని లెస్లీ కేరవన్, లూయీజోర్డన్, నిత్యోల్లాసకరుడైన మారిస్ షెవలియర్ చక్కగా నటనలో పాటలో చూపారు. ఈ చిత్రం చూచినతర్వాత ఈనిర్మాతలు ఇలాంటి చలనచిత్రాలు మరికొన్ని అందిస్తే బాగుండునన్న అభిలాష ప్రేక్షకులకు కలుగుతుంది.

డాంయాంకీస్

"డాం యాంకీస్" అంత గొప్పచిత్రం కాదు కాని చెప్పుకోతగింది. బ్రాడ్వేలో సంగీతనాటకంగా విజయం సాధించిన ఇతివృత్తాని కిది చలనచిత్ర రూపం. బేస్‌బాల్ ఆట నేర్చుకోటానికి తదితర సుఖాలన్నీ త్యజించే ఒక నడివయస్సు క్రీడాభిమాని కృత్యావ్యవస్థలు ఇందు బాగా కానవస్తవి. ఈ చిత్రానికి వాల్‌స్టన్, నాట్యతార గ్వెన్ వెర్డన్‌ల నటనతో పాటు బహువర్ణ ఛాయాగ్రహణం ఎంతో శోభ చేకూర్చింది.

బిగ్ కంట్రీ

ఈ ఏడాది నిర్మింపబడిన వెస్టర్న చిత్రాలలో మేటిగా "ది బిగ్ కంట్రీ"ని ఎన్నుకొనటం చాల సులభం. దీనిని మామూలు స్టంటు చిత్రంగా తయారుచేశాడు. అయితే కన్నులపండువగా ఉండే వర్ణఛాయాగ్రహణం, వీనుల విందు చేకూర్చే సంగీతం దీనికి నిండుతనం సమకూర్చాయి. గ్రెగరీపెక్, జీన్ సిమన్స్, చార్ల్టన్ హెస్టన్, బరల్ ఐవ్స్, కెరాల్ బేకర్ మొదలైన నటులు మూడుగంటలసేపు నడచే ఈ చిత్రానికి జీవంపోశారు.

—నార్మన్ స్మిత్

నిజం కావలసిన కలలు

(13-వ పేజీతరువాయి)

కొన్ని పనులు చేయాలి, తప్పదు!' అని అనుకుంటూ స్నానం చెయ్యటానికి కిందికెళ్లాను! స్నానాల గదిలో కూనిరాగం తీస్తూ చాలా చాలా ఆలోచించాను!

స్నానంచేసి పైకి వచ్చేటప్పటికి తలుపు కిందగా బాదరంగు కవరొకటి లోనికి ప్రవేశించి నా కోసం ఎదురుచూస్తోంది! తుండుగుడ్డా, సబ్బుపెట్టె చాపమీదకి విసిరేసి— అట్లాగే వాకిట్లో కూర్చొని కవరు చించాను. ఎందుకో ఉదయం వచ్చినకల గుర్తొచ్చింది! ఆశగా, ఆతురతగా కవరు తెరిచాను. రెండేరెండు పంక్తుల సమాధానం: 'నీ అప్లికేషను అందింది. ఆ ఉద్యోగం నీకివ్వటం సాధ్యపడదు!'

ఆ వుత్తరం చూసి నేను నిలువునా నీరు కారలేదు, నిరాశలో కుంగిపోలేదు! ఇలాంటి వెన్నిజరిగాయో! అయితే నాకు నవ్వొచ్చింది—అంతకు కొద్దిక్షణాల పూర్వం ఆ ఉత్తరాన్ని చూసి ఆశాభావాన్ని కల్పించుకొని వుదయం చూసిన స్వప్నాన్ని స్మృతికి తెచ్చుకొన్నందుకు!

వెంటనే చాపమీద పడుకొని వుదయం చూసిన కలలాంటిదాన్ని మళ్ళీ కనాలనిపించింది. కాని ఇప్పుడెలా? శైరతాబాదు వెళ్ళాలి! మూడింటికి ఇంటర్వ్యూ! ఏమో ఎవరుచూశారు! లక్ష్మి నన్ను ప్రేమించినట్టుగానేఆవుద్యోగంకూడా నన్ను వరిస్తుందేమో!

నిజంగా నాకు వుద్యోగంవస్తే ఎంతమంది సంతోషిస్తారు!

ఆరోజున లక్ష్మి మొహంమీద వెన్నెల తాండవిస్తుంది!

హోటల్ ప్రొప్రయిటరు—'నేను చెప్పలేదు నాయనా!' అంటాడు.

నారాయణరావు దగ్గర పదిహేను నయా పైసలు అప్పు చేయాల్సిన అవసరముండదు!

అద్దె వసూలు చేసేగుమాస్తా కర్ర చంకన బెట్టుకొని మరీ మాట్లాడిస్తాడు!

ఆరోజు!

ఆరోజు ఎంత మంచిరోజు!

ఆ మంచిరోజు కోసం ప్రయత్నించేందుకు నేనుబయలుదేరివెళ్తున్నా! బై, బై! ★

మీరు మలబార్ గ్లోరీ టాయిలెట్ సబ్బును ఎన్నుకొన్నది చాల మంచిపని

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రెస్, నాసిక్ రోడ్

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor S. Sambhu Prasad